

## పనామా కాలువపై

2వ పేజీలో...

# ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- త్వరలోనే పవర్ ఫుల్ ప్రకటన ఉంటుందన్న అమెరికా ప్రెసిడెంట్
- అవసరమైతే బలవంతంగా స్వాధీనం చేసుకోవడానికీ సిద్ధమనే సంకేతాలు
- అమెరికా దురాక్రమణకు భయపడబోమన్న పనామా ప్రెసిడెంట్

ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి3: అమెరికా పౌరుల ప్రయో జనాలే తనకు ముఖ్యమని చెబు తూ ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచే డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుం టున్నారు. అమెరికాలోకి అక్రమ వలసలను అడ్డుకోవడం లేదం టూ పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోలపై పన్నులు విధించా రు. తాజాగా పనామా కాలువపై చైనా జోక్యాన్ని తప్పుబడుతూ సం చలన వ్యాఖ్యలు చేశారు. అమెరి కా ఎన్నికల ప్రచారంలో ట్రంప్ పలుమార్లు పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసు కుంటామని చెప్పారు. పనామా కాలువ విష యంలో త్వరలో కీలక పరిణా మాలు చోటు చేసుకుంటాయని తాజాగా వెల్లడించారు. అవసర మైతే బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలిచ్చారు. అదే సమయం లో ఇందుకోసం బలగాలను ఉ పయోగించాల్సిన అవసరం ఉ ండకపోవచ్చని ట్రంప్ చెప్పారు.





- వసంతపంచమితో పోటెత్తిన భక్తజనం
- మూడంచెల భద్రతతో సమీక్షించిన అధికారులు
- భక్తుల తాకిడిపై సిఎం యోగి వేకువజామునే సమీక్ష

## కుంభమేళాలలో

# జనజాతర

2వ పేజీలో...



2వ పేజీలో...

## కుంభమేళా తొక్కిసలాట

# ఘటనపై చర్చించాలి

- పార్లమెంటులో విపక్షాల ఆందోళన
- తిరస్కరించిన స్పీకర్, డిప్యూటి చైర్మన్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి3: కుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను పార్లమెంట్ చర్చించాలంటూ లో విపక్షాలు లేవనెత్తాయి. సోమవారం ఉభయ సభలు ప్రారంభం అయిన వెంటనే పెద్దఎత్తున నిరనసలు చేపట్టడంతో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను లోక్‌సభ స్పీకర్ తీవ్రంగా ఖండించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ.. నినాదాలు ఆగలేదు.



## ఫుడ్ సెక్యూరిటీకి

# గ్లోబల్ హబ్‌గా భారత్

- ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేంజర్‌గా మారుతోంది
- ఏఐ సాంకేతికతలో ముందు వరుసలో ఇండియా
- వికసిత భాతర్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్
- మీడియాతో సిఎం చంద్రబాబు వెల్లడి

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి3 : ఫుడ్ సెక్యూరిటీకి గ్లోబల్ హబ్‌గా భారత్ మారబోతోందని ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీకి గేమ్‌ఛేం జర్‌గా భారత్ మారనుందని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియా తో మాట్లాడుతూ.. ఏఐ సాంకేతికతలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. బీజేపీ, ఎన్డీఏకు ఎందుకు ఓట్లు వేయాలో చెప్పడానికి ఢిల్లీ వచ్చానని అన్నారు. ఢిల్లీ చూసినప్పుడు అందరిలో ఒక అభిప్రాయం వస్తుందని.. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం, రాజకీయం కాలుష్యం ఆరోగ్యానికి హానికరమన్నారు.

2వ పేజీలో...

## డిప్యూటి సిఎం భట్టితో



# బిసి కమిషన్ సభ్యుల భేటీ

## ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర



### 5న ఎన్నికలకు భారీగగా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల మైకులు మూగబోయాయి. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8వ తేదీన వారి భవితవ్యం తేలనుంది.

2వ పేజీలో...



- గత పాలకుల కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యం
- యాజమాన్యాలకు మంత్రి లోకేశ్

## ఇంజనీరింగ్

# కాలేజీల్లో నాణ్యత పెంచండి

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైనందున ప్రాథమిక స్థాయి నుంచే పరివర్తనకు కృషి చేస్తున్నా మన్నారు. గత పదేళ్లుగా సంస్కరణలు లేని ఇంటర్ విద్యలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు.

3వ పేజీలో...

# కెసిఆర్‌కు లీగల్ నోటీసులు



2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ కు లీగల్ నోటీస్ జారీ అయ్యింది. అసెంబ్లీకి గైర్హాజరు నేపథ్యంలో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ ఇవాళ ఈ నోటీసులు పంపింది.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం



2వ పేజీలో...



2వ పేజీలో...

# అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలి

## కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని కోరిన మంత్రి సీతక్క

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: తెలంగాణలోని అంగన్ వాడీలకు కేంద్ర వాటా నిధులు పెంచాలని కేంద్రమంత్రి అన్నపూర్ణ దేవిని మంత్రి సీతక్క కోరారు. ఢిల్లీలో సోమవారం కేంద్రమంత్రి అన్నపూర్ణ దేని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సీతక్క వెంట తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్ ఉన్నారు. ఈ సందర్బంగా చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం కోసం అమలు చేస్తున్న స్కీమ్ లకు రాష్ట్రానికి ఎక్కువ నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు

సందర్భాలలో హెచ్చరించిం ది. తాజాగా ట్రంప్ తీవ్రమైన ఆరోపణలు చేశారు. పనామా కాలు వను పరోక్షంగా చైనా నిర్వహిస్తోందని, అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. అందుకే పనామా కాలువను తిరిగి స్వాధీనం చేసుకోబోతున్నామని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే,అగ్రరాజ్యం అమెరికాదురాక్రమణకు భయప డబోమని, ఈ విషయంలో అమెరికాతో చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పనామా ప్రెసిడెంట్ జోస్‌రౌల్ ములినో తేల్చిచెప్పారు.

## కెసిఆర్‌కు లీగల్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి...**



అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని, శాసన సభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని పేర్కొంటూ అసోసియేషన్ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపించారు.

కేటాయించాలని విజ్ఞప్తి చేశారు సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో అమలుచేస్తున్న స్కీమ్ ల వివరాలు, ఖర్చు చేస్తున్న బ్జడెట్, ఇందులో కేంద్రం వాటాపై కేంద్ర మంత్రికి వివరించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరిన్ని పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం ఇచ్చే నిధులలో వాటా పెంచితే చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు మరిన్ని స్కీమ్ లు అమలు చేయొచ్చని సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాలామృతం, బాలామృతం ప్లస్, ఐసిడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే విధానాన్ని కేంద్ర మంత్రికి వివరించారు

## కుంభమేళా తొక్కిసలాట ఘటనపైచర్చించాలి

**మొదటిపేజీ తరువాయి...**

ఈ పరిస్థితుల మధ్యే లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగాయి. పార్ల మెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యా యి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమా ధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడించేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంట్ అజెండాపై బిజెనెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. నిబంధనలు 267 కింద ఇచ్చిన మొత్తం 9 నోటీసులను రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. 2022 డిసెంబర్ 8, డిసెంబర్ 19న రూల్ నెంబర్ 267 కింద ఇచ్చిన వివరణను సభ్యులు గుర్తు చేసుకోవాలని రాజ్యసభ చైర్మన్ పేర్కొంటూ .. ఈనోటీసులు ఆ ఆదేశాలకు అనుగుణంగా లేనందున తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. కుంభమేళా నిర్వహణలో లోపాలు, రాజ్యాంగాన్ని అగౌరవపరచడంపై నోటీసులు వచ్చాయని అన్నారు. కుంభమేళా ఘటనపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

ఢిల్లీలో కలుషితమైన నీరు ఉందని.. యమున కలుషితం అయిపోయింద న్నారు. వికసిత భారత్ రియాలిటీ అని చెప్పుకొచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్ ఉందని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మారుమోగుతోందని తెలిపారు. భారత్‌లో భారీ పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు వస్తున్నారని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించబోతోందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నా రు. ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయ న్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు వ్యాపార వేత్తలుగా రాణిస్తున్నారని తెలిపారు. పవర్, ఇన్సూరెన్స్, మైనింగ్ సహా పలు రంగాల్లో సంస్కరణలు తీసుకువ చ్చామని. పలు రంగాల్లో భారీ పెట్టుబడులు వస్తున్నా యన్నారు. ఏపీలోనే తొలిసారి విద్యుత్ రంగం సంస్కరణలు తీసువచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ బడ్జెట్ సమ్మిళిత అభివృద్ధికి దోహదం చేస్తుందని.. అన్నదాత, యువత, మహిళలు ఈ బడ్జెట్ ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఇప్పటికే దేశ జనాభా లో 50శాతం కంటే ఎక్కువ ఆధారపడి ఉన్నారన్నారు. దీనిపై ఫోకస్ పెంచడం ద్వారా భారత్ ఫుడ్ సప్లయ్ చైన్‌లో గ్లోబల్ లీడర్ అవుతుందన్నారు. ఈరోజుల్లో వర్క్ ఫ్రమ్ హోం సాధారణం అయిపోయిందని.. ఇంట్లో కూర్చుని మరోవైపు వ్యవసాయం పర్యవేక్షించుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ బ్జడెట్ ద్వారా మరింత ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇచ్చారని.. సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు లేకుండా స్వయం సమృద్ధి కుటుంబ స్థాయిలో సురక్షిత తాగునీరు అందించాలని అనుకున్నారని.. కానీ ఢిల్లీలో ఆ పథకాన్ని అమలు చేయలేదని.. అలా చేస్తే క్రెడిట్ మోడీకే వెళ్తుందని చేయలేదని అన్నారు. స్వచ్ఛ భారత్ కూడా అమలు చేయలేదని.. ఢిల్లీలో ఎక్కడ చూసినా దుర్గంధమే... చెత్తాచెదారమే అని విమర్శించారు. ఢిల్లీలో కొత్త మౌలిక వసతులు ఏవైనా కల్పించారా? ఎప్పుడో కట్టినవే తప్ప కొత్త ప్రాజెక్ట్స్ ఏమీ లేవన్నారు. ఎవరైనా ఢిల్లీకి ఉపాధి అవకాశాల కోసం వస్తారని... కానీ ఇప్పుడు అందరూ ఢిల్లీ విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దావోస్‌లో అందరూ ఇండియా గురించి మాట్లాడుతున్నారన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్టానికి ఆక్సిజన్ ఇచ్చారని.. రాష్ట్ర అభివృద్ధికి ఇంకా కష్టపడాలని అన్నారు. గత పాలనతో రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని వ్యాఖ్యలు చేశారు. బ్జడెట్‌లో రాష్టానికి కొంత ప్రయారిటి ఇచ్చారన్నారు. బ్జడెట్‌లో ఏం ఇచ్చారని కొందరు అంటున్నారని.... మన పేరు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. 16 వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చర్చిస్తానని.. లోటు బ్జడెట్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలోని షహదారా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న చంద్రబాబు... షహదారా ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ఈరోజు ఏపీకి రానున్నారు సీఎం. నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు ఢిల్లీ నుంచి ఏపీ సచివాలయానికి చంద్రబాబు రానున్నారు. ఆర్టీజీతో పాటు ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల అమలుపై ఫీడ్ బ్యాక్‌పై సమీక్ష చేయనున్నారు.

## కుంభమేళాలలో జనజాతర



ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి3 : ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో భక్తులు జాతర కొనసాగుతోంది. సోమవారం వసంత పంచమి సందర్భంగా అమృతస్నానాలకు భక్తులు క్యూ కట్టారు. సోమవారం తెల్లవారుజాము నుంచే త్రివేణీసంగమంలో పెద్ద ఎత్తున భక్తులు పుణ్యస్నానాలు చేసారు. వసంత పంచమి ని పురస్కరించుకొని సోమవారం 4 కోట్ల నుంచి 6 కోట్లమంది జనం రానున్నట్లు అధికారులు అంచనా వేసారు. మౌనీ అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో భద్రతను మరింత పటిష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. అటు

**మొదటిపేజీ తరువాయి...**

యూపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెల్లవారుజామున 3.30 గంటల నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఉదయం 6 గంటల్లోపే కొంతమంది అఖాడాలు అమృతస్నానాలు ఆచరించారు. నాగసాధువులు కూడా రానున్నారు. త్రివేణీ సంగమం వద్ద భక్తులపై హెలికాప్టర్లతో పూలవర్షం కురిపించారు. తెల్లవారుజామున 4 గంటల వరకు 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఇప్పటివరకు 34.97కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. 144ఏళ్లకోసారి వచ్చే ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. జనవరి 29న మౌనీ అమావాస్యను పురస్కరించుకుని కుంభమేళాకు భక్తులు పోటెత్తిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది.

# నేడు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

**మొదటిపేజీ తరువాయి...**

### ఎస్సీవర్గీకరణ, బిసి రిజర్వేషన్లపై చర్చ
### ఉదయం కేబినేట్ భేటీలో బిసి నివేదికకు ఆమోదం
### అసెంబ్లీకి కెసిఆర్ రావాలన్న మంత్రి పొన్నం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణపై మంగళవారం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకోసం మంగళవారం అసెంబ్లీ ఒకరోజు సమావేశం కాబోతున్నది. సుప్రీం తీర్పునకు అనుగుణంగా చర్చించి ఎస్సీ వర్గీకరణపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రత్యేక సమావేశానికి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విపక్ష నేత కెసిఆర్‌కు సూచించారు. ఆయన వస్తారా లేదా అన్నది అనుమానంగానే ఉంది. ఇకపోతే బిసి కమిషన్ నివేదికను ఉదయం జరిగే కేబినేట్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తారు. అనంతరం అసెంబ్లీలో చర్చకు పెడతారని అంటున్నారు. ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశం జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీకి, ఏకసభ్య కమిషన్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్ మధ్య కీలక భేటీ కొనసాగింది. ఈ మీటింగ్ లో ఉత్తమ్ కుమార్ తో పాటు కమిటీ వైస్ ఛైర్మన్ దామోదర్ రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాబినెట్ సబ్ కమిటీకి ఎస్సీ వర్గీకరణ నివేదికను ఏక సభ్య కమిషన్ అందజేసింది. ఆగస్టు 1వ తేదీ, 2024న సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది.అయితే, తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు అధ్యయనం కోసం రాష్ట్ర సర్కార్ 2024 అక్టోబర్ 11న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అఖ్తర్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించింది. రెండు నెలల్లో అధ్యయనం చేసి తుది నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఇవ్వాలని సూచించింది. దీంతో అధ్యయనం పూర్తి చేసిన కమిషన్ ఈరోజు సబ్ కమిటీకి రిపోర్టును అందజేసింది. కేబినెట్ సబ్ కమిటీ తిరిగి మరోసారి సమావేశం అయ్యింది. సచివాలయంలో చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన భేటీలో మళ్లీ సమావేశం అయ్యారు. కాగా, మంగళవారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అనేది వేచి చూడాల్సిందే. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉదయం జరిగే కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్రత్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్ధేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్ధేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

**మొదటిపేజీ తరువాయి...**

పోలింగ్‌కు ముందు రెండు రోజులు కీలకం కావడంతో అప్రమత్తమైన ఎన్నికల సంఘం ప్రలోభాలను అరికట్టేందుకు నిఘా పెంచింది. చివరి రోజున రాజకీయ పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. అధికారం కాపాడుకునేందుకు అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ అనేక హామీలతో ప్రజల్లోకి వెళ్లింది. రెండు దశాబ్దాలకు పైగా అధికారానికి దూరమైన భాజపా చివరి రోజు 22 రోడ్ షోలు నిర్వహించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. 2013కు ముందు



పదిహేనేళ్లు పాలించిన కాంగ్రెస్.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. మరోవైపు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సంఘం ప్రకారం.. దిల్లీలో 1.56కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరికోసం 13,766 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా.. ఇందులో దివ్యాంగుల కోసం 733 కేంద్రాలున్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీని తెలుసుకునేందుకు క్యూ మేనేజిమెంట్ సిస్టమ్ అప్లికేషన్‌ను దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ముందస్తు పోలింగ్ సదుపాయం కల్పించగా.. ఇప్పటికే 7,980 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ నేపథ్యంలో దేశ రాజధానిలో భారీ సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు. 200 కంపెనీలకు పైగా సాయుధ బలగాలు, 15వేల మంది హోంగార్డులు, 35వేల మంది దిల్లీ పోలీసులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారు. 3వేల పోలింగ్ బూత్‌లను సున్నితమైనవిగా గుర్తించిన ఎన్నికల అధికారులు.. కొన్ని ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి జనవరి 7 నుంచి ఇప్పటివరకు 1049 కేసులు నమోదయ్యాయి. లక్ష లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు 1353 మందిని అరెస్టు చేశారు. రూ.77కోట్ల విలువైన 196 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## డిప్యూటి సిఎం భట్టితో బిసి కమిషన్ సభ్యుల భేటీ



**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో బీసీ కమిషన్ సమావేశం అయ్యింది. ఉమ్మడి జిల్లాల పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో మల్లు భట్టి విక్రమార్క తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్ల మార్పులు, అభ్యంతరాలు స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను వివరించారు. బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మీ రంగు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో చర్చించడం జరిగింది. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రితో కూలంకషంగా చర్చించడం జరిగింది. బిసి కమిషన్ కు మరిన్ని అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ చేయాల్సిన విషయమై సవివరంగా చర్చించారు.

కాదు. కాలుష్యాన్ని తొలగించే ప్రయత్నాలు చేస్తామని ఇరు పార్టీలు ఎక్కడా ప్రకటించలేదు. ప్రజలపై చిత్తశుద్ధి లేదనడానికి వీరి ప్రచార తీరే నిదర్శనం. ప్రధానంగా బిజెపి గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉంది. ఆప్ కూడా పదేళ్లుగా ఢిల్లీలో అధికారంలో ఉంది. అయినా ఈ సమస్యను పదేళ్లలో గుర్తించి చర్యలకు ఉపక్రమించలేదు. ఎక్కడా వీరికి చిత్తశుద్ధి కానరాలేదు. నీటి కాలులష్యాన్ని రాజకీయ కోణంలో చూపించి, లబ్ది పొందాలన్న దుగ్ధ రెండు పార్టీలది. వీరికి చిత్తశుద్ధి లేదని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ అక్కర్లేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనున్నాయి. ఈ క్రమంలో బిజెపిని దెబ్బతీసే ప్రయత్నంలో భాగంగా యమునా కాలుష్యంపై దుమారం రేపారు. అయితే దీనిపై చర్యలు తీసుకోవాల్సిన బిజెపి సహజంగానే ఎదురుదాడికి దిగింది. కేజ్రీవాల్ తీరును తప్పు పట్టింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పాగా వేసే ప్రయత్నంలో ఉన్న బిజెపి ఆప్ ను దెబ్బతీసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టి పార్టీ మారేలా చేస్తున్నారు. అలాగే యమున విషయంలో కూడా సానుకూలంగా స్పందించి కాలుష్యరహిత యమునను చేద్దామన్న సంకల్పం ప్రకటించలేదు. ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ఆమ్ఆద్మీ పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పోటీపడుతున్నాయి. ముఖ్యంగా ఆమ్ఆద్మీ పార్టీకి ఈసారి గెలిచే అవకాశం లేకుండా బిజెపి సర్వశక్తులూ ఒడ్డుతోంది.ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా, జెపి నడ్డాలు ప్రచారంలో దూకుడు పెంచారు. కేజీ్రవాల్పై విమర్శలు గుప్పించడంలో భాగంగా యమునా కాలుష్యంపై ఎదురుదాడికి తెగించారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈసారి తమదే విజయమని ఢంకా బజాయిస్తున్నారు. మరోవైపు కేంద్రమంత్రులు రాజ్నాథ్ సింగ్, జెపి నడ్డా, యపి సిఎం యోగి ఆదిత్యానాథ్ తదితరులు ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు.ఈ తరుణంలో యమునా నదిపై రగడ ఆమ్ఆద్మీ, బిజెపి పార్టీల మధ్య వ్యవహారం రచ్చగా మారింది. యమునానది కాలుష్యం కావడానికి హర్యానా ప్రభుత్వమే కారణమని కేజీ్రవాల్ ఆరోపించడం రాజకీయ దుమారం రేపింది. యమునను విషతుల్యం చేశారని ఆరోపించారు. తాను బతికి ఉన్నంతవరకు యమునా నది నీటిని ఢిల్లీ ప్రజలు తాగకుండా చేస్తానని కూడా కేజ్రీవాల్ ప్రకటించారు. ప్రధాని తాగే నీటిలో ఎవరైనా విషం కలుపుతారా అంటూ కేజ్రీవాల్ తీరుపై ప్రధాని మోడీ మండిపడ్డారు. మొత్తంగా ఇదో ఎన్నికల ప్రచారాశంగా మారింది. అంతేగానీ యమునా కాలుష్య నివారణకు సవాళ్లుగా మారివుంటే బాగుండేది. కానీ అలా చేసే దమ్ము,ధైర్యం వీరికి లేదు. అయితే యమున కాలుష్యంపై వచ్చి లేదా చేసిన ఆరోపణలపై మాత్రం హర్యానా ప్రభుత్వంతోపాటు కేంద్రఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఇది రెండు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడమవుతుందని, ఢిల్లీ జల్బోర్డు ఉద్యోగులు విషాన్ని ఎలా గుర్తిస్తున్నారో చెప్పాలని ఎన్నికల కమిషనర్ కోరారు. ఈ మేరకు కేజీ్రవాల్కు నోటీసులు పంపారు. యమునా నదిలో అమోనియా కలియడంవల్ల విషపూరితం కాకుండా నివారించ వలసిన బాధ్యత ఢిల్లీ ఆప్ ప్రభుత్వానిదేనని ఎన్నికల కమిషనర్ గుర్తుచేశారు. మరోవైపు హర్యానా సిఎం నయాబ్సింగ్ సైనీ యమునా నదిని తాగడం వైరల్ అయింది. ఆయన నీటిని తాగినట్టు నటించారే తప్ప అసలు తాగలేదని, నోట్లోని నీటిని వెంటనే ఉమ్మేశారని కేజీ్రవాల్ ఆరోపించారు. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీ యమునా నీటిని తాగి ఊసేసిన వీడియో క్లిప్ను కేజీ్రవాల్ పోస్టు చేశారు. అమోనియో కాలుష్యం కారణంగా యమునా నీరు ఢిల్లీ ప్రజలకు ప్రాణాంతకంగా మారిందన్న తనపై కేసు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని కేజీ్రవాల్ ధ్వజమెత్తారు. మొత్తంగా యమునానది కాలుష్య కాసారాంగా మారిందన్నది నిజం. అది తాగడానికి పనికి రానంతంగా తయారయ్యిందన్నది కూడా నిజం, ఈ విషయంలో ఇరు ప్రభుత్వాలు చేతగానితనాన్ని బయటపెట్టుకున్నాయి. ఏ పార్టీ అయినా, ప్రభుత్వమైనా, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలి. సమస్య ఉత్పన్నం అయితే స్పందించి, పరిష్కార మార్గం చూపాలి. కానీ అలా జరగడం లేదన్నదే బాధ. తాగునీటి సమస్యను పరస్పరం భూతద్దంలో చూపించి ఓట్లవేట సాగించడం దుష్టరాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. ఇప్పుడు ఢిల్లీలో జరుగుతున్న యమునా నది రగడ కూడా అంతే. ఎన్నికలు వచ్చేవరకు యమునా నది సమస్య ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వానికి పట్టలేదు. సమస్య ఉందని తెలిసి కూడా పట్టించుకోలేదు. వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కేజీ్రవాల్ యమునా నదిని ప్రక్షాళనం చేస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ సమస్యను విస్మరించారు. ఢిల్లీ ఒక్కటే కాదు...ప్రధాన నదులు కాలుష్యకాసారాలుగా మారాయి. అయినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ సమస్యలపై చిత్తశుద్ధి లేని ఈ పార్టీలకు గట్టిగా బద్ధి చెప్పాల్సి ఉంది. నదుల కాలుష్యానికి తీసుకుంటున్నచర్యలను కేంద్రం వివరించాలి. ఏ మేరకు ఎలాంటి ప్రయత్నాలు చేశారో చెప్పాలి. ఎంతకాలంలో నదుల కాలుష్యాన్ని అరికట్టగలరో ప్రజలకు హామీ ఇవ్వాలి. అప్పుడే ప్రజలు నమ్మతారు.



( పెండ్యాల రామ్ కుమార్, మంథని ): తెలంగాణ సాయుధ పోరాట వీరుడు, కార్మిక నాయకుడు, ఉర్దూ కవి ముఖ్దుం మొహి యుద్దీన్... ఆయన1908 ఫిభ్రవరి 4న మెదక్, హైదరాబాద్ స్టేట్ లో ఆయన జన్మించారు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చేసింది. ఉస్మానియా యూనివర్సిటీలో మఖ్దూమ్ (1934-37) హాస్టల్లో ఉండేవాడు. అక్కడ తన తొలి కవిత 'టూర్' 1934లో రచించాడు. మఖ్దూమ్, కవి గా, నాటక రచయితగా, నటుడిగా ప్రసిద్ధుడయ్యాడు. 1934లో బెర్నార్డ్ షా నాటకానికి 'హోష్ కె నా ఖూన్' అనే ఉర్దూ అనుసరణ రాసి హైద్రాబాద్లో రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో ప్రదర్శించాడు. గురుదేవులు ఆ నాటకం చూసి ఆనందం పట్టలేక, నాటక ప్రదర్శన అయిపోగానే స్టేజిపైకి వెళ్ళి మఖ్దూమ్ని అభినందించి, తన శాంతినికేతన్కు వచ్చి చదువుకోవా ల్సిందిగా ఆహ్వానించాడు. మఖ్దూమ్ 'మర్షదే కామిల్' అనే మరో నాటకం రాశాడు. 1937లో మఖ్దూమ్ తన 29వ యేట ఎం.ఎ. డిగ్రీ తీసుకున్నాడు. 'ఉర్దూ నాటకం'పై ఒక పరిశోధన పత్రం కూడా రాశాడు. హైకోర్టు పక్కన గల సిటీ కాలేజీలో అధ్యాపకుడిగా ఉద్యోగం దొరికింది. కమ్యూనిస్టు రహస్య పత్రిక 'నేషనల్ ఫ్రంట్' సంపాదించి చదివేవాడు. 1930-40లలో హైద్రాబాద్లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వరరావు, గులాం హైదర్, రాజ బహదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పనిచేస్తుండేవాడు. "రైతుకు రొట్టె నివ్వని పొలమెందుకు, కాల్చేయండి ప్రతి గోధుమ కంకిని!" అనే ఇక్బాల్ కవితను నినదించేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్పురి, సిబ్తె హసన్లతో కలిసి హైద్రాబాద్లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరా వులతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుం దేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసనమండలికి ఎన్నికై మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. అందరూ కలిసి భోజనం చేసే దస్తర్ఖాన్ల గురించి కల గన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం. మతాన్ని దూషించలేదు అనుసరించలేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం.హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు (1952) శాసనమండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956-1969), భారత కార్మిక వర్గ విప్లవ చరిపూతలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ.నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు.1952-55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953-54) పనిచేశాడు.1969, ఆగష్టు 25 తేదీన గుండెపోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్నగర్లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు.

# పేద విద్యార్థికి వాకర్స్ అసోసియేషన్ చేయూత

**పెద్ద మనసు చాటుకున్న రవీందర్ రావు, దాతలు**

**విద్యా దేవి వనంలో విరబూసిన వేద రాజర్షి**

హుజురాబాద్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: హుజురాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తండ్రీ లేని కుమారి భానోతు వేద రాజర్షి తల్లి శ్రీదేవి, కుమార్తె వేద రాజర్షి అమ్మాయి కష్టపడి చదివి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నందు ఫ్రీ సీటు సంపాదించడం అభినందనీయం, కాని.. కనీసం ప్రభుత్వానికి కట్టే ఫీజూ, బుక్స్ కొనే తాహతు కూడ లేని కారణంగా వచ్చిన సీటు చేజారిపోయే అవకాశం ఉందని ఆ విద్యార్థి బాధపడుతున్న తరుణంలో స్థానిక 29వ వార్డు మాజీ కౌన్సిలర్ ముక్క రమేష్ ఈ సమస్యను మానవతామూర్తులు అయిన హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు తెలపడంతో వారు హక్కున చేర్చుకుని మొత్తం ఫీజూ బుక్స్ కొరకు 25 వేలు అవసరం ఉంది కనుక వాకర్ సభ్యుల దృష్టి తీసుకువెళ్లారు. దీంతో సహృదయులు మానవతావాది మంచి మనసు గల వ్యక్తి అయిన వర్దినేని రవీందర్ రావు క్రషర్ యజమాని పెద్ద మనసు చేసుకొని, ఈ రోజు వాకింగ్ హైస్కూల్ మైదానంలో అప్పటికప్పుడు స్పందించి 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం వల్ల పలువురు ఆయనను అభినందించారు. అలాగే వాకర్ అధ్యక్షుడు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎం.డి. మతిన్ 2వేలు వేద రాజర్షికీ అందించారు. అలాగే ఐజెల్ అశోక్ 2000 రూపాయలు, డాక్టర్ నాగలింగం ?1500, పలువురు వాకర్స్ సభ్యులు మరో 20 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమె చదువుకు అవసరమైన 25 వేల రూపాయలను సమకూర్చి అందజేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు. దయామయులు ఎవరైన దాతలు వుంటే పెద్దమనసు చేసుకొని ఆర్థిక సహాయం చేయాలని వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం విజ్ఞప్తి చేశారు.

# ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యత పెంచండి



**మొదటిపేజీ తరువాయి...**

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ సూచించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా విద్యావ్యవస్థ నిర్వీర్యమైనందున ప్రాథమిక స్థాయి నుంచే పరివర్తనకు కృషి చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా సంస్కరణలు లేని ఇంటర్ విద్యలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అన్ని విద్యాసంస్థల్లో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెరగాల్సి ఉందన్నారు. విద్యావ్యవస్థలో నైతిక విలువలతో కూడిన సంస్కరణలు తేవాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆర్టీఎఫ్ స్కాలర్షిప్లకు సంబంధించి తొలి విడతలో రూ.788 కోట్లకు గాను, ఇప్పటికే రూ.571.96 కోట్లు విడుదల చేశామని.. రెండు, మూడు రోజుల్లో మిగిలిన రూ.216.04 కోట్లు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని.. చర్చలు, సంప్రదింపుల ద్వారానే విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ (ఔజీసజీ ఒనీ၊బర) స్పష్టం చేశారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్తో సమావేశమయ్యారు. కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పర్చూరి అశోక్ బాబు, వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్లేస్మెంట్స్ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా ప్రభుత్వానికి తెలపాలని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించి ఇంజినీరింగ్ విద్య నాణ్యత పెంచేందుకు అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ సొమ్మును ఎప్పటికప్పుడు క్యాలెండర్ ప్రకారం విడుదల చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఫీజులను సవరించాలని విజ్ఞప్తి చేశారు.

# బడ్జెట్లో ఎపి పేరు లేకుంటే నిధులు రానట్లు కాదు

**అనేక పథకాలకు నేరుగా నిధులు విడుదలవుతున్నాయి**

**మీడియా సమావేశంలో చంద్రబాబు వవరణ**



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: కేంద్ర బడ్జెట్లో ఏపీ పేరు ప్రస్తావించలేదన్న విమర్శలపై సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. పేరు ప్రస్తావించనంత మాత్రాన రాష్ట్రానికి నిధులు రానట్లు కాదన్నారు. కొన్ని పథకాలకు ఎప్పటిలాగే నిధులు కేటాయించారని చెప్పారు. 'కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పథకాల నిధులను గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశం ఏపీకే ఉందని అన్నారు. ఈ మేరకు ఇదివరకే మేం ఆయా రంగాల్లో పాలసీలు తీసుకొచ్చాం. విభజన కన్నా వైకాపా పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. ఈ రెండు అంశాలను ఆర్థిక సంఘానికి వివరించి నిధులు కోరతాం' అని చంద్రబాబు తెలిపారు. సోమవారం ఆయ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయని చంద్రబాబు అన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించానని చెప్పారు. గతంలో ఐటీపై, ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐ సాంకేతికతలో భారత్ ముందుందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో మన దేశం పేరు మార్మోగుతోందన్నారు. '2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బ్జడెట్ కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయి. విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రథమంగా ఏపీలోనే జరిగాయి. ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్ఛేంజర్గా మారబోతోంది. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ముందుకొస్తున్నారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. నూతన ఆవిష్కరణలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోంది. వృద్ధిరేటు పెంచేలా ఈ బ్జడెట్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యవేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారు. సమ్మిళిత వృద్ధితోనే అభివృద్ధి సాధ్యం. ఎవరికి ఓట్లు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించాలి. దిల్లీలో వాతావరణ కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. అభివృద్ధికి దిల్లీ ఆమడ దూరంలో ఆగిపోయింది. సమస్యల వలయంలో చిక్కుకుంది. అభివృద్ధి కావాలంటే భాజపాకు ఓట్లు వేయాలి. దిల్లీలో భాజపా గెలుపు.. దేశ ప్రగతికి మలుపు. సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి. విభజనతోనే కాదు.. గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఏపీ పూర్తిగా దెబ్బతింది. విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రానికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరుతున్నా. మన పరిపాలన బాగుంటే కేంద్రం చేయూత ఇస్తుంది. అప్పుడు ఏపీ అభివృద్ధి పరుగులు తీస్తుంది. అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని ఇప్పుడిప్పుడే చక్కదిద్దుతున్నాం. ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు

కమాన్పూర్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: కమాన్ పూర్ (గుండారం) ప్రభుత్వ కళాశాలలో సీసీ కెమెరాలు సోమవారం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ తెలిపారు. ఐ పి కి పరీక్ష ల నిర్వహణ కోసం అన్ని ప్రయోగ శాలలతో పాటు గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోవు ఇంటర్ అన్ని పరీక్షలను సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోవు ఇంటర్ పరీక్షలు కొరకు ముందస్తు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.



పెగడపల్లి, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని, క్రీడాకారుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో కీ.శే అనిరెడ్డి సత్యనారాయణ జ్ఞాపకార్థం గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీకి సంబంధించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పాల్గొని, విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులకు ట్రోఫితో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... టోర్నీలో విజయం సాధించిన జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఆట అన్నాక గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు నిరాశ చెందకుండా మరింత కష్టపడాలనీ, ఇంత పెద్ద ఎత్తున టోర్నీని నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందిస్తున్నామని, కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ కలిసి ఉండే ఆర్గనైజేషన్ ఉంది అంటే అది కేవలం క్రీడలు, క్రీడ మైదానమే అని, క్రీడాకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర రాములు గౌడ్, చాట్ల భాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కడారి తిరుపతి, ఇనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి, పవన్ రెడ్డి, ప్రశాంత్, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

రగిలిపోతున్నారు. కేవలం రెండు రోజుల్లోనే క్వింటా ధర ఏకంగా మూడువేలు తగ్గిపోవడంతో నష్టాలు తప్పవంటూ ఆందోళన చెందుతున్నారు. తెలంగాణాలో వేరుశనగ పంటపై ఆధారపడ్డ రైతులు ఎక్కువగానే ఉన్నారు. అయితే ఇప్పుడు ఈ రైతులకు పెట్టిన పెట్టుబడి తిరిగి వెనక్కు రావడం అటుంచితే నిండా అప్పుల్లో మునిగిపోయే దుస్థితి ఏర్పడింది.తాజాగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో క్వింటా వేరుశనగ ధర ఏడువేల రూపాయల నుంచి ఏకంగా రెండు రోజుల్లో నాలుగువేలకు పడిపోయింది. ఇదేమని ప్రశ్నించేందుకు వెళ్లిన రైతులకు అధికారుల నుంచి బెదిరింపులు ఎదురవ్వడంతో రెచ్చిపోయారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ ను చొక్కా చిరిగేలా కొట్టారు. వికారాబాద్ జిల్లాలో సైతం వందలాదిగా రోడ్డెక్కిన పల్లీ రైతులు, గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఆందోళనలు చేశారు. రైతులు ఇంతలా రోడ్డెక్కడానికి ప్రధాన కారణం లాభాలు పక్కన పెట్టి కనీసం గిట్టుబాటు ధరకూడా రాకపోవడమే.గతంలో 500 రూపాయలు ఉండే ఎరువుల బస్తా ఇప్పుడు 1800 రూపాయలు పలుకుతోంది. విత్తనాల ఖర్చు పెరిగిపోయింది. పురుగు మందుల ధరలు సరేసరి. కూలీల ఖర్చులు సైతం భారంగా మారాయి. ఇలా వెనక్కు రాకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణా వేరుశనగ రైతన్న.అయితే దీనిపై మార్కెట్ కమిటీ మరోలా స్పందిస్తోంది. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈ ఏడాది వేరుశనగ పంటలో ఆశించిన స్థాయిలో నాణ్యత లేదు. పంట నాణ్యత లేకపోవడం వల్లనే ధరలు అమాంతం పడిపోయాయి. ఇదే విషయం రైతులకు వివరించే ప్రయత్నం చేస్తున్నామంటున్నారు. మా పంటకు నాణ్యత లేకపోతే రెండు రోజుల క్రితం క్వింటా ఏడువేల రూపాయలకుపైగా ఎందుకు ధర పలికింది. ఇప్పుడు కేవలం రెండు రోజుల్లోనే ఎందుకు ఇంతలా పతనమైంది. ఇందంతా మార్కెట్ కమిటీ అధికారులు చేస్తున్న కుట్ర, కావాలనే రైతులను ముంచుతున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా తెలంగాణ వ్యాప్తంగా వేరుశనగ రైతల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలకు కనీసం గిట్టుబా టుధర కల్పిస్తామంటూ ప్రకటనలు చేసే ప్రభుత్వాలు, పల్లీ రైతలను ఆదుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇలాగే వదిలిస్తే గతంలో పత్తి రైతుల ఆత్మహత్యల తరహాలో పల్లీ రైతుల ఆత్మహత్యలు తప్పవం టూ హెచ్చరిస్తున్నారు రైతులు. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే రైతులకు న్యాయం చేయాలనే డి?మాండ్ చేస్తున్నారు.

# వచ్చే నెలలో వరంగల్ ఆస్పత్రి ప్రారంభం..

## వడివడిగ పనులు

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రకాలుగా కృషి చేస్తోంది. ఈ మేరకు.. అన్ని రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. రవాణా సౌకర్యాలపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. రైల్వేలైన్లు, రోడ్డు మార్గాల నిర్మాణంపై కసరత్తు చేస్తోంది. మరోవైపు.. మామునూరు ఎయిర్‌పోర్టు పనుల్లో వేగం పెంచింది. ఇక.. వరంగల్‌లో వైద్యరంగాన్ని కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే.. వరగంల్‌ను హెల్త్ సిటీగా మార్చాలన్న ఉద్దేశంతో.. నగరంలోని సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనుల్లో వేగం పెంచింది.గత ప్రభుత్వ హయంలో 2021 జూన్ 21న మొదలుపెట్టిన 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. భవన నిర్మాణం ఇప్పటికే పూర్తవగా.. ప్రస్తుతం లోపల అత్యవసర సేవలు, 12 అంతస్తుల్లోని పడకలకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీలైన్, విద్యుత్తు, నీటిపైపులు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్ల నిర్మాణం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణం అందులోని అన్ని అనగా ఆక్సిజన్, ఫైర్, ఏసీ, విద్యుత్తు, నీరు సరఫరాకు సంబంధించిన అనుసంధాన పనులు జరుగుతున్నాయి. అయితే.. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించ నున్నట్లు నోడల్ అధికారి, ఎంజీఎం ఇంఛార్జి సూపరింటెండెంట్ డా. కిషోర్‌కుమార్ తెలిపారు.అయితే.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని 59 ఎకరాల్లో 24 అంతస్తుల్లో నిర్మిస్తుండగా.. 12 అంతస్తుల్లో 34 వైద్యవిభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం వినియోగించుకునేందుకు అనుగుణంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఆస్పత్రిలో ఏకంగా.. 2208 పడకలు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా సదుపాయాలు కల్పిస్తున్నారు.ఇక.. మిగిలిన అంతస్తుల్లో డాక్టర్ల సమావేశ మందిరం, పీజీ విద్యార్థుల తరగతి గదులు, గ్రంథాలయం, ల్యాబ్‌లు, ఇలా అన్నిరకాల సదుపాయాలు కల్పించనున్నారు. ఈ మేరకు.. అన్ని పనులు శరవేగంగా సాగుతున్నాయి.కాగా.. భవన నిర్మాణం, సర్వీసుల కోసం రూ.884 కోట్లు ఖర్చు చేస్తుండగా.. రూ.107 కోట్లతో వైద్యపరికరాలు కొనుగోలు చేస్తున్నారు. ఇక.. మిగతా పనులకు రూ.125 కోట్లు ఖర్చు పెట్టనున్నారు. మొత్తంగా.. రూ.1,116 కోట్లతో ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్మిస్తున్నారు. కాగా.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే.. వరంగల్ జిల్లా ప్రజలకు వైద్యానికి ఎలాంటి లోటు లేకుండా ఉంటుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# టీడీపీ కేడర్ లో నిస్తేజం

నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటు న్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిట్ బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేంటని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపెట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధి నాయకత్వాన్ని కలవరానికి గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అంటున్నారు.. మరొక వైపు క్యాడర్ నుంచి బలమైన ఫీడ్ బ్యాక్ వచ్చే అవకాశముందని భావిస్తున్నప్పటికీ తమ సొంత సోషల్ మీడియా ప్రత్యర్థి పాత్ర పోషించడం కొంత ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబు నాయుడు, లోకేష్ వంటి నేతల నిర్ణయాలను కూడా కడిగిపారేస్తున్నారు. ఉచిత ఇసుక విధానంతో పాటు మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఒక్కటేమిటి అన్ని అంశాలపై సొంత పార్టీనే క్యాడర్ కార్నర్ చేస్తుండటంతో అటు పోస్టింగ్ లను పెట్టేవారిపై చర్యలు తీసుకోలేక, ఇటు వారిని ఆపలేక టీడీపీ నాయకత్వం రాజకీయంగా ఇబ్బందుల పాలవుతుంది. దీంతో క్యాడర్ ను కంట్రోల్ చేయడంపైనే ప్రస్తుతం ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. మరి లోకేష్ అయినా క్యాడర్ ను కంట్రోల్ లో పెట్టాలని నేతలు కోరుతున్నారు.

# తాసిల్దార్ కార్యాలయానికి తాళం

## –కాంట్రాక్టర్ నిరసన

రంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయం ( జడ్పీ గెస్ట్ హౌస్) నిర్మాణం చేసి నాలుగు సంవత్సరాలు గడిచిన బిల్లు రాలేదంటూ కాంట్రాక్టర్ దానయ్య గేట్ కు తాళం వేసి నిరసన తెలిపారు. కాంట్రాక్టర్ తాళం వేయడంతో రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని కాంట్రాక్టర్ తో మాట్లాడి తాళం తీయించి పోలీస్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. దీంతో నిరసన సద్దుమణిగింది. కాగా నాలుగు సంవత్సరాల క్రితం రూ.50 లక్షలతో జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని నిర్మించాలని.. తాసిల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో అధికారులు తనను నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని అధికారులు చెప్పడంతో అప్పులు చేసి పూర్తి చేశానన్నారు. ఆ తర్వాత పలుమార్లు అధికారులను కాంట్రాక్టర్ బిల్లు ఇవ్వాలని అడిగినా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు బిల్లు ఇవ్వకపోవడంతో అప్పులు ఇచ్చినవారు ఇంటి దగ్గరికి వచ్చి మా ఇంటికి తాళం వేసి ఇబ్బందులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడంతో తన కుటుంబ సభ్యులు కాపాడారన్నారు. అప్పుల బాధ తీర్చలేక తనకున్న భూమిని, ప్లాటుని అమ్మి అప్పులు కట్టిన ఇంకా పూర్తి అవ్వలేదని.. ఇప్పటికైనా అధికారులు తనకు బిల్లు ఇప్పించాలన్నారు.

# కేసులతో విలవిలలాడుతున్న లీడర్స్

కాకినాడ, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పుడు మాట్లాడేందుకు ఎవరు బయటకు వస్తున్నారు అని చూస్తే.. కళ్ల ముందు ఒక్క అంబటి రాంబాబు మాత్రమే కనిపిస్తున్నారు. అప్పుడ ప్పుడూ రోజా వస్తున్నారు. మహిళల్ని అరెస్టు చేయవద్దని చంద్రబాబు స్పష్టం చేశారన్న విషయం బయటకు వచ్చిన తర్వాత ఆమె ఎక్కువగా మీడియా ముందుకు వస్తున్నారు. అయితే మిగతా అగ్రనేతలు ఎవరూ ప్రభుత్వంపై పోరాటానికి ముందుకు రావడం లేదు. చివరికి విజయసాయిరెడ్డి వంటి నేతలు రాజకీయ సన్యాసం ప్రకటించేస్తు న్నారు. దీనంతటికి కారణం హైకమాండ్ అండగా ఉంటామన్న భరోసా ఇవ్వకపోవడమేనని ఆ పార్టీ నేతల్లో చర్చ జరుగుతోంది. పేర్ని నాని గతంలో తరచుగా మీడియా ముందుకు వచ్చేవారు. ఇప్పుడు ఆయన కూడా కనిపించడం లేదు. ఆయనపై బియ్యం మాయం కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో కిందా మీదా పడి ఆయన కుటుంబం అరెస్టు కాకుండా రక్షించుకునేందుకు ఎవరికీ కనిపించకుండా తిరిగారు. ఎలాగోలా అరెస్టు నుంచి రక్షణ పొందినా ఆయన మీడియా ముందుకు రావడం లేదు. నియోజకవర్గంలో పెద్దగా తిరగడం లేదు. ఒక్క పెద్దిరెడ్డి కాదు శ్రీకాకుళంలో ధర్మాన దగ్గర నుంచి కడపలో శ్రీకాంత్ రెడ్డి వరకూ అందరూ వీలైనంత వరకూ మౌనం పాటిస్తున్నారు. దీంతో వైసీపీ పూర్తి స్తబ్దతగా మారిపో యిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనంతటికి కారణం అధికారం పోవడం వల్ల వచ్చి పడిన ఒత్తిళ్లే. అధికారంలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కార్యకలాపాల వల్ల ఇప్పుడు వారు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. పార్టీ ముఖ్యనేతలు కేసుల పాలైనా పార్టీ నుంచి సహకారం అందకపోవడం చాలా మంది సీనియర్ నేతల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోందని చెబుతున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ .. అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఆయన ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. మొదట్లో ఆయనకు మద్దతుగా వైసీపీ నుంచి కాస్త సహకారం లభించినప్పటికీ తర్వాత వారు కూడా పట్టించుకోలేదు. చివరికి నందిగం సురేష్ భార్య పోరాడి .. ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారని చెబుతున్నారు. బెయిల్ పై నందిగం సురేష్ బయటకు వచ్చే సమయంలో గుంటూరు జిల్లాకు చెందిన ఒక్క వైసీపీ నేత కూడా ఆయనకు స్వాగతం చెప్పేందుకు రాలేదు. దీంతో ఆయన హతాశుడయ్యారు. రాజకీయ పరమైన కేసు అని ప్రజల్లోకి వెళ్లాలంటే పార్టీ సపోర్టు ఉండాలని లీడర్లు కోరుకుంటారు.కానీ పార్టీ సపోర్టు లేకపోవడంతో వారు వీలైనంత వరకూ సైలెంట్ గా ఉండాలని అనుకుంటున్నారు. లీడర్లతో పాటు క్యాడర్ కూడా సమస్యల్లో ఉంది. పార్టీ అధికారం పోయిన వెంటనే చాలా మంది సోషల్ మీడియా కార్యకర్తలు అకౌంట్లను డీయాక్టివేట్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే కొంత మంది మాత్రం పార్టీ అండగా ఉంటుందని నిలబడి పోరాడాలనుకున్నారు. వారిపై కేసులు నమోదు కావడంతో చాలా రోజుల పాటు జైల్లో ఉండాల్సి వచ్చింది. ప్రత్యేకంగా లాయర్ల బృందాన్ని పెట్టినట్లుగా ప్రకటించినప్పటికీ ఆ సహకారం ఎవరికీ అందలేదు. దీంతో వైసీపీ కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారి సంఖ్య కూడా తగ్గిపోయింది. హైకమాండ్ పార్టీ నేతలు, కార్యకర్తలకు అండగా ఉండకపోవడం వల్లే ఈ సమస్యలు వచ్చాయని ఆ పార్టీ వారు అనుకుంటున్నారు.

# ఇక అంతా ఆయనేనా

ఒంగోలు, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: వైసీపీలో నెంబరు టూ అనుకునే వారంతా వరసగా వెళ్లిపోతున్నారు. జగన్ పార్టీని వీడి సీనియర్ నేతలు వెళ్లిపోతుండటంతో ఇక నెంబరు 2 స్థానం ఎవరిదన్న దానపై ఆసక్తికరమైన చర్చ మొదలయింది. మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబరు టూ గా వ్యవహరించారు. ఆయనను కొద్దికాలం క్రితం జగన్ ఉత్తరాంధ్రకు ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. అయితే ఆయన రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇప్పుడు జగన్ ఎవరి మీద ఎక్కువ ఆధారపడతారన్న దానిపై చర్చ జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన ప్రభుత్వ సలహాదారుగానే పనిచేశారు.. జగన్ చెప్పిన పనిని చేయడమే సజ్జల రామకృష్ణారెడ్డి చేసేవారు. జగన్ ఆదేశాలను అమలు చేసేంత వరకే సజ్జల పని. అంతకు మించి జగన్ వద్ద ఫ్రీగా మాట్లాడేందుకు కూడా ఆయనకు అవకాశం లేదన్నది



అందరికీ తెలిసిందే. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆయనపై వరసగా కేసులు కూడా నమోదయ్యాయి. సకల శాఖ మంత్రిగా ఆయన నాడు పేరు పొందడంతో ప్రస్తుత అధికార పార్టీకి లక్ష్యంగా మారడంతో ఆయన కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. రేపు ఎన్నికల సమయం వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం వైసీపీని వదిలి జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. జగన్ కు దగ్గర బంధువు కావడంతో ఆయనకు కొంత ఫ్రీ హ్యాండ్ ఉండేది. ప్రకాశం జిల్లాలో ఆయన చెప్పిన వారికే 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాల్లో జగన్ టిక్కెట్ ఇచ్చారంటారు. ఆయన సిఫార్సుకు అంత వాల్యూ జగన్ ఇచ్చేవారు. అదే సమయంలో జగన్ కు బాబాయి అయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలో చేయి పెట్టడానికి వీలయ్యేది కాదు. ఎందుంకటే బాలినేని, వైవీ సుబ్బారెడ్డికి మధ్య పొసగేది కాదు. అందుకే జగన్ వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆధ్మాత్మిక కార్యక్రమాలకే పరిమితం చేశారంటారు. ఇక ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో లేరు. బాలినిని జనసేనలో ఉన్నారు. ఇక అంతా వైవీ సుబ్బారెడ్డిదే అన్న టాక్ నడుస్తుంది. జగన్ వద్ద స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పేందుకు వైవీ సుబ్బారెడ్డికి మాత్రమే అవకాశం ఉండటంతో ఆయనకు ఇక పార్టీలో ప్రయారిటీ పెరుగుతుందంటున్నార. పైగా జగన్ ఆయనకు రాజ్యసభ పదవి కూడా ఇవ్వడంతో ఢిల్లీలో కూడా లాబీయింగ్ చేయడానికి కీలకంగా మారనున్నారు.

# ఏకంగా సీఐ నే బ్లాక్ మెయిల్ చేసిన నకిలీ విలేకర్ల ముఠా

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: నల్గొండ జిల్లాలో నకిలీ విలేకర్ల ముఠా ఒకటి పోలీసులను టార్గెట్ చేసింది. అక్రమాలు బయటపెడతా అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. వీరి డిమాండ్లకు ఓ సీఐ తలొగ్గడం గమనార్హం. 5 లక్షలు ఇవ్వాలని సదరు ముఠా డిమాండ్ చేయగా, వారి ఆగడాలు తట్టుకోలేక సీఐ తన మిత్రుడి ద్వారా 1.10 లక్షలు ముట్ట జెప్పినట్లు తెలుస్తోంది. అయిన ఇప్పటికీ ఆ ముఠా బెదిరింపులు ఆగలేదు. తాము డిమాండ్ చేసిన సొమ్ములో మిగతా 4 లక్షలు ఇవ్వాలంటూ వేధించడం ప్రారంభించింది.ఈ ముఠా ఆగడాలు భరించలేక సదరు సీఐ తన శాఖలోని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆ ముఠాలోని ఒక నకిలీ విలేకరిని అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి.



దైవభక్తి కలగాలని ప్రతి ఆలయంలో శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్ఛారణులతో విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేస్తారు మాజీ రాజ్యసభ సభ్యులు కమిటీ చైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతరావు నేతృత్వంలో హుజురాబాద్ సింగపురం గ్రామంలోని శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అంగరంగ వైభవంగా వైభవోపేతంగా ధ్వజస్తంభ పునః ప్రతిష్ట చేయడం జరిగింది ఈనెల 1వ తేదీ శనివారం గణపతి పూజతో మొదలుకొని పుణ్యాహవాచనం, దీపారాధన, కంకణ ధారణ, నవగ్రహ వాస్తు, యోగినికి సంబంధించిన పూజలు, క్షేత్రపాలక అంకురార్పణ, అగ్ని ప్రతిష్టతో శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా ప్రారంభం చేశారు. రెండవ రోజు ఆదివారం నాడు స్థాపిత దేవత పూజలు మూల మంత్రచారణలతో గోవింద నామస్మరణ చేశారు సోమవారం అశేష భక్తజన సందోహంలో అత్యంత వైభవంగా కోలాహలంగా ధ్వజస్తంభ పునఃప్రతిష్టాపన చేశారు దీనిలో ప్రాణ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, మహదాశీర్వచనం, తదితర పవిత్ర క్రియలు ఆధ్యాత్మిక శక్తిని పెంచి, భక్తులకు మంచి ఫలితాలు కలిగిస్తుందని .భక్తులకు శ్రేయస్సు కలగాలని మంచి ఫలితాలను కలిగించేందుకు,భక్తులకు ఆధ్యాత్మిక మార్గంలో శక్తివంతమైన అనుభూతులను అందిస్తుంది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్, వి లక్ష్మీకాంతరావు దంపతులు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు వొడితల కిషన్ రావు దంపతులు, వొడితల ఇంద్రనీల్, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**-గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు..**

**-టీచర్స్ స్థానానికి ముగ్గురు నామినేషన్లు దాఖలు**

**-జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి**




కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్లో ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లోనూ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరించారు. సోమవారం రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ అనంతరం మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడం వల్ల నామినేషన్లు స్వీకరణ జరగదని, ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన,13 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సందేహాలను నివృత్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేశామని చెప్పారు. అభ్యర్థులు రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి తూ.చ తప్పకుండా పాటించాలని ,ర్యాలీలు, సమావేశాలు, సభలు తదితర వాటికి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆమె కోరారుఈనామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు తగిన సూచనలు, సలహాలు అందించేందుకు అధికారులు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరు శ్రీకాంత్ అనే అభ్యర్థి ఇటు గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు రెండు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన దూడ మహిపాల్, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడెంకు చెందిన గవ్వల లక్ష్మి, మేడ్చల్ కు చెందిన కంటే సాయన్న గ్రాడ్యుయేట్ స్థానానికి ఒక్కొక్క సెట్ నామినేషన్ వేశారు. హైదరాబాద్ కు చెందిన చాలిక చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ స్థానానికి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అలాగే అదిలాబాద్ కు చెందిన మంచికట్ల ఆశమ్మ ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కూర రఘోతంరెడ్డి, చాలిక చంద్రశేఖర్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ఒక్కొక్క సెట్టు నామినేషన్, సిలివేరు శ్రీకాంత్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఆయా అభ్యర్థుల నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి నామినేషన్లను స్వీకరించారు. పోలీసులు ఈ మేరకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. కలెక్టర్ పమేలా సత్పతితో పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్**



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: రాబోయే స్థానిక సంస్థ గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి స్థానిక ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు (లోకల్ బాడీస్) లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గ్రామ పంచాయతీలలో 2వ సప్లిమెంట్ ఓటర్ జాబితా నమోదు, మండలాలకు ఎంపిటిసిల కేటాయింపు, ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మ్యాన్ పవర్ , బ్యాలెట్ బాక్సుల సన్నద్ధత , సిబ్బందికి అవసరమైన శిక్షణ, రిటర్నింగ్ అధికారుల నియామకం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ తదితర అంశాల పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయతీ, స్థానిక సంస్థ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని ఆయన సూచించారు.ఎంపిటిసి, జడ్పిటిసి ,గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులుగా నిర్మించబడిన వారికి చేపట్టాల్సిన విధులను వివరిస్తూ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, వారిని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అదనపు కలెక్టర్ లను ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకునే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎంపిటిసి ,జడ్పిటిసి ఓటర్ జాబితా తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 2వ దశ సప్లిమెంట్ ఓటర్ జాబితా తయారు చేయాలని, పోలింగ్ కేంద్రాల ఓటర్లను మ్యాప్ చేయాలని, దివ్యాంగ ఓటర్లకు కల్పించాల్సిన వసతుల పై ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ కార్యదర్శి అందించిన సూచనలను నోట్ చేసుకున్నామని , క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల కమిషన్




ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ రాబోయే ఎన్నికలకు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలో మొదటి దశలో 137 గ్రామాల్లో 1188 వార్డులలో, రెండవ దశలో 123 గ్రామాల్లో 1080 వార్డులలో ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని, సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా పంచాయితి అధికారి శేషాద్రి, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డిప్యూటి జెడ్పీ సీఈవో గీతా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: సామాజిక దోపిడీ అన్యాయం జరుగకుండా ఉండాలంటే రాజ్యాంగ ఫలాలు అందరికీ సమాన స్థాయిలో ఉండాలని,ఆర్టికల్ 342 ప్రకారం వర్గీకరణ తప్పకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ అమలు జాప్యాన్ని నిరసిస్తూ శుక్రవారం ఏడో తేదీన హైదరాబాద్లో జరిగే వేయి గొంతుకలు లక్ష డప్పులు సాంస్కృతిక కళా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సోమవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో వేయి గొంతులు - లక్ష డప్పులు" భారీ సాంస్కృతిక కళా ప్రదర్శన గోడ పత్రికను ఎమ్మార్పీఎస్ కోహెడ అధ్యక్షులు దబ్బెడ రాజు మాదిగ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మలా జయరాజు,మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, అంబేడ్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు, మంద మల్లేశం లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఏబీసీడీల వర్గీకరణకు అనకూలంగా సుప్రీం కోర్ట్ తీర్పునిచ్చి 7 మాసాలు గడిచిపోయినప్పటికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నేటికి వర్గీకరణ చేయకపోవడం అన్యాయం అని అన్నారు. ఎస్సీ ఉపకులాలకు జరుగుతున్న విద్య ఉపాధి ప్రభుత్వ ఉద్యోగం వంటి అనేక రంగాలలో అన్యాయం జరుగుతుందని, ఇలాంటి సామాజిక దోపిడీ అన్యాయం జరుగకుండా ఉండాలంటే రాజ్యాంగ ఫలాలు అందరికీ సమాన స్థాయిలో ఉండాలని, ఆర్టికల్ 342 ప్రకారం వర్గీకరణ తప్పకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని,మేమెంతో మా వాటా అంత అంటూ తక్షణమే వర్గీకరణకు ఉపక్రమించాలని డిమాండ్ చేశారు. మా వాటా తేలేదాకా ఉద్యమం ఆపేది లేదని, దండోరా ఎమ్మార్ పిఎస్ జెండా నీడన మాదిగ జాతి, ఉప కులాల తరుపున పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు. హైదరాబాద్ లో 7వ, తారీకు రోజున జరిగే వేయి గొంతులు - లక్ష డప్పుల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు కోహెడ మండలం లోని అన్ని గ్రామాల ఎమ్మార్పిఎస్ కమిటీ సభ్యులు మాదిగ జాతి కులబందవులు, అనుబంధ సంఘాల నాయకులు, యువకులు, మహిళలు ఇంటికోక డప్పు తీసుకుని హైదరాబాద్ తరలి రావాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకట స్వామి, డా. వేల్పుల జయ శంకర్ గాదెపాక రవీందర్,లింగాల సాయన్న, పద్మారెడ్డి చేపూరి రవీందర్,చింతకింది శంకర్, వేల్పుల జాన్, పొన్నాల లక్ష్మణ్,మంకాల రమేష్,అందె బాబు,కనగండ్ల శంకర్ కాత కొమురయ్య, పొన్నాల శంకర్,వేల్పుల లక్ష్మీ నారాయణ, చుంచు మల్లయ్య,జెరిపోతుల రాజు, చిట్యాల నవీన్,మంద బాలయ్య, మంద కుమార్, కార్తీక్ మైసయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి




జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, పిబ్రవరి 03: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, గౌతమ్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు మధు సుధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన బిట్ల శివ 60 వేల రూపాయలు.. తిమ్మాపూర్ గ్రామం రంగనబోయిన సంతోష్ 42500/- రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దుబ్బాక నియోజకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, ఉపాధ్యక్షుడు కడుదూరి నరేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గుండవెల్లి తాజా మాజీ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, అంజి రెడ్డి, యాడవరం భాస్కర్. మండల కనకయ్య, దేవస్వామి, 20 వార్డు దుబ్బాక మున్సిపల్ ఇంచార్జి ఐరేణి సాయి తేజ గౌడ్, శ్రీరామ్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమని తెలిపారు. ఇద్దరు కేంద్ర మంత్రుల ఉండి కూడా రాష్ట్రానికి నిధులను రాబట్టడంలో విఫలమైనారని తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే కూడా వారు కూడా నిధులను తీసుకురావడంలో విఫలమైనారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఒక రూపాయి వసూలు చేస్తే తిరిగి తెలంగాణకు 40 పైసలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో కూడా అన్యాయం చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి అనేక నివేదికల ద్వారా నిధులు కేటాయించాలని, విభజన హామీలు నెరవేర్చాలని తెలిపిన బిజెపి ప్రభుత్వం తెలంగాణపై కక్ష కట్టి నిధులు కేటాయించకపోవడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మర్క పద్మ గౌడ్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, పల్లె సుధాకర్, కూతురు చందు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండిచేయి

## -రాష్ట్రాల హక్కులను లాక్కునే చర్యలు
## -ప్రైవేటీకరణ కోసం బాటలు

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశ విద్యారంగానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపింది అని టి,ఎస్,ఎస్,ఎఫ్ నాయకులు అధ్యక్షులు మోతె రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యను మరింత కార్పొరేట్, ప్రైవేటీకరణకు దగ్గర చేస్తున్న విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని, గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2శాతం మాత్రమే పెరిగింది 12467.39 కోట్ల నుండి 12500 మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి.ఈ నిధులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవు,ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రగా ఉంది ఈ నేపథ్యంలో పాఠశాల విద్యకు 73008 కోట్ల నుండి 78572 కోట్లకు నిధులు కేటాయించారని, 500 కోట్లు మాత్రమే పెంచారని, ఇలా బడ్జెట్ లో పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని అన్నారు. ఉన్నత విద్య కోసం నామమాత్రంగానే 2025-2026 బడ్జెట్ కనిపిస్తుంది రూ 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం 5శాతం మాత్రమే పెరుగుదల చూడవచ్చు, కాబట్టి విద్యారంగానికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని వారు అన్నారు

# ఏపీకి 4 అంబులెన్సులు ఇచ్చిన 'సూద్ చారిటీ ఫౌండేషన్'

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: ఆరోగ్యం-సామాజిక సంక్షేమం విషయంలో సేవలు అందించే 'సూద్ చారిటీ ఫౌండేషన్'.. రాష్ట్రంలో ప్రజారోగ్య సంరక్షణ కోసం నాలుగు అంబులెన్స్‌లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు, సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా అంబులెన్సులు ఇచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసర వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడంపై ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాము అందించిన అంబులెన్సులతో ఆపదలో ఉన్నవారికి భరోసా లభిస్తుందని సోనూసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

03: సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ లో శనివారం రోజు పశువుల అంగడిలో తైబజార్ కూలీలుగా పనిచేస్తున్న దుబ్బాక అంబేద్కర్ సంగం యువకులను కమ్మర్పల్లి గ్రామానికి చెందిన మేకల గొర్ల వ్యాపారులు తైబజార్ వసూల్ విషయంలో తైబజార్ కట్టకుండా వారిపై దాడికి దిగి నానా బూతులు తిట్టి కట్టెలతో దాడి చేశారు వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది పోలీసు ఉన్నత అధికారులు అట్టి విషయంపై విచారణ జరిపి దళితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అయన అన్నారు.

ఆధ్వర్యంలో ఆదివారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర సాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఇన్విటేషన్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పలు రాష్ట్రాల నుంచి సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ ఐశ్వర్య, సిరివెన్నెల, జ్ఞాన శ్రీ, శృతి, రిచిత గోల్డ్ మెడల్స్. సౌమ్య, శ్రీ నిత్య, విహాన్ సిల్వర్ మెడల్స్ . మిరుదొడ్డి మోడల్ మోడల్ స్కూల్ హర్షిత గోల్డ్ మెడల్ దుబ్బాక ఎం పి పి ఎస్ స్కూల్ అక్షిత,



భవ్య శ్రీ గోల్డ్ మెడల్స్. అక్షయ, చరణ్ సిల్వర్ సిల్వర్ మెడల్స్, సరస్వతి గ్లోబల్ స్కూల్ అర్చన గోల్డ్ మెడల్, చైతన్య సిల్వర్ మెడల్. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అర్చన సిల్వర్ మెడల్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనోజ్ తేజ సిల్వర్ మెడల్. గాయత్రి వివేకానంద విద్యాలయం నిశాల్ సిల్వర్ మెడల్. మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్. ఋషి విద్యాలయం శ్రేయన్ష్ బ్రౌన్జ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్స్ బ్రౌన్జ్ మెడల్ సాధించిన విద్యార్థులను అలానే కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ లచ్చ పేట మోడల్ స్కూల్ బుచ్చిబాబు, మిరుదొడ్డి మోడల్ స్కూల్ అర్చన ప్రియదర్శిని, జెడ్ పి హెచ్ ఎండి జమీర్, సరస్వతి గ్లోబల్ స్కూల్ వెంకట్ రెడ్డి అలానే పలు ప్రిన్సిపల్స్ అలానే రెంజుకీ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్, జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, దూడేల సురేందర్ సుబ్బు అభినందించారు.

# క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

## -డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా జడ్జి శ్రీవాణి,




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: ప్రజలందరు క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా జడ్జి శ్రీవాణి, ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ గీత నాగశ్రీ అన్నారు. అక్షర ఫౌండేషన్, సూర్యాపే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ గీతా నాగేశ్వరి సోమవారం వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, రాయినిగూడెం, సూర్యాపేటలో నిర్వహించిన క్యాన్సర్ నివారణపై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడారు. క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధని, ప్రపంచంలో వంద రకాల క్యాన్సర్ ఉన్నాయని తెలిపారు దేశంలో క్యాన్సర్ తో మృతి చెందే వారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతుందని తెలిపారు. ఈ వ్యాధి సోకడానికి ముఖ్య కారణాలు జన్యువులు జీవనశైలి ఆహారపు అలవాట్లు వలన క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొమ్ము, గర్భాశయ, కిడ్నీ, ఊపిరితులు, నోటి, యూరినల్ కాన్సర్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నేడు క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స చేయవచ్చని తెలిపారు, సర్జరీ కంటే నివారణ పై దృష్టి సారించాలని తెలిపారు. సమాజంలో అక్షర ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, ఆడెపు రమేష్, సాధినేని శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, వినయ్ కుమార్, నీలిమ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధి దేవత సరస్వతీ మాత

## శ్రీ సరస్వతీ విద్యా నిలయంలో వసంత పంచమి వేడుకలు



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: జ్ఞానాన్ని, జ్ఞాపకాన్ని ప్రసాదించే తల్లి విద్యను, ప్రతిష్టను కవితా శక్తిని అందించే సకల విద్యాప్రదాయని శ్రీ సరస్వతీ మాతయని ఆంగ్లమాధ్యంలో పునః ప్రారంభమవుతున్న శ్రీ సరస్వతీ విద్యాలయం యాజమాన్య కమిటీ అధ్యక్షులు ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మాగ శుద్ధ పంచమి రోజున వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని 2025- 26 విద్యా సంవత్సరంలో ప్రారంభ కార్యక్రమం గా చిన్నారులకు 150 మందికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్షరాభ్యాస కార్యక్రమం ముందు సరస్వతి మాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి సభా వేదికపై పాఠశాల నిర్వహణ గురించి ప్రసంగించార. సభాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రధాన వక్త కే శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశభక్తి సంస్కృతి నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసన ప్రక్రియలతో ఆటపాటలతో కూడిన నర్సరీ నుండి 5వ తరగతి వరకు పూర్తి ఆంగ్ల మాధ్యమంలో తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతన యాజమాన్య కమిటీ కార్యదర్శి యానాల వెంకటరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులకు పూర్వ విద్యార్థులకు పూర్వ ఆచార్యులకు స్వాగతం పలుకుతూ అంకితభావంతో ప్రామాణికమైన విద్యను అందిస్తామని తెలిపారు. ఇంకా వేదికపై ఉపాధ్యక్షులు గుండా రమేష్, కోశాధికారి కొత్త మల్లికార్జున్ విద్యా సలహా సభ్యులు పివి లక్ష్మీనారాయణ, జి హైమావతి, గజ్జల వెంకటరెడ్డి, సభ్యులు పర్వతం శ్రీధర్, శ్రీనివాస్, డాక్టర్ మురళీధర్ రెడ్డి, నరేంద్ర రావు, నాగావళి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి లోబడి ప్రచారం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్





మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: మెదక్ జిల్లాలో ఉపాధ్యాయ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్క పొలిటికల్ పార్టీ, ఇండిపెండెంట్ అభ్యర్థి తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా నిజాంపేట్ మండల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సంబంధిత తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ మరియు టీచర్స్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని 21 మండలాల పరిధిలో గ్రాడ్యుయేట్ ( 22) టీచర్స్- (21) మొత్తం -43 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నామని, ఈ ఎన్నికలకు బ్యాలెట్ పేపర్స్ ఉపయోగిస్తారని, అవసరమగు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను పొలిటికల్ పార్టీలు తప్పనిసరిగా సంబందిత ఆర్డీవోల దగ్గర అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని, జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి

మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రాన్ని చిన్న చూపు చూసినందుకు కేంద్ర మంత్రిలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలనీ మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ డిమాండ్ చేశారు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార? వెళ్లి ప్రధాన మంత్రి ని, కేంద్ర మంత్రులను కలసిన పట్టించు కోలేదు అని దుయ్య భట్టారు, 8మంది ఎంపీ లు 2కేంద్ర మంత్రులు ఉన్న ఫలితం శూన్యం అని ఆయన అన్నారు, 2ఎంపీ ఉన్న పొరుగు రాష్ట్రము 30,000వేల కోట్లు కేటాయించారు, తెలంగాణ రాష్ట్రము లొ బీజేపీ కి 8ఎంపీ లు 2కేంద్ర మంత్రులను కూడా కేంద్రం పట్టించు కోలేదు అని పేర్కొన్నారు, అందుకే వారు రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసారు, బడ్జెట్ విషయం లొ తమతో కలిసి, టిఆర్ఎస్ కేంద్రం పై పోరాటం చేయాలన్నారు, రాజకీయాలకు అతీతంగా మోడీ పై యుద్ధం ప్రకటించాలన్నారు.

ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిరసన. కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొని ప్రధాని చౌరస్తాలో గాంధీ విగ్రహం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలలో వివక్షత చూపుతూ బడ్జెట్ కేటాయించకపోవడం ఆ రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేయడం బిజెపి పార్టీ నిరంకుశ ప్రజాస్వామ్య విరుద్ధం ఒక బిజెపి పాలిత రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆ విషయాన్ని గుర్తుతెలిగాలి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంకు తీవ్ర అన్యాయం చేశారు కేంద్రంలో గత రెండు పర్యాయములు అంటే పది సంవత్సరాలు రాష్ట్ర అధికారం ఉన్నప్పుడు యువజన హామీలు అమలు చేయక తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారు ఇప్పుడు తెలంగాణ ప్రజలు మీరు ఈ రాష్ట్రాన్ని న్యాయం చేస్తారని ఎనిమిది స్థానాలు పార్లమెంటు స్థానాలు గెలిపిస్తే ఇప్పుడు కూడా విభజన హామీలు ఏ మాత్రం పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడం సిగ్గుచేటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేయర్ బంగి అనిల్ కుమార్ కాల్వ లింగస్వామి మహంకాళి స్వామి కొలిపాక సుజాత ఎండి ముస్తఫా మారెల్లి రాజిరెడ్డి సుతారి లక్ష్మణ్ బాబు బొమ్మక రాజేష్ చుక్కల శ్రీనివాస్ గట్ల రమేష్ పాత పెల్లి ఎల్లయ్య శంకర్ నాయక్ కొప్పుల శంకర్ పెద్దల్లి ప్రకాష్ తేజస్విని చుక్కల శ్రీనివాస్ గుండేటి రాజేష్ ఆసిఫ్ పాషా సింహాచలం గఫూర్ గడ్డం శ్రీనివాస్ రాజ రెడ్డి అల్లి శంకర్ కుడుదల శివ శ్రీనివాస రెడ్డి దాసరి విజయ్ ఉదయ్ రాజ్ ఆడెపు రవి గుండేటి శంకర్ ఆవిడ్ సత్యనారాయణ శాంతి తో పాటు సుమారు 500 మంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

బూడిద గణేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రంలోని వ్యవ సాయరంగానికి కార్మికులకు అట్టడుగు వర్గ దళిత జాతులకు విద్యార్థి లోకానికి తీరని నష్టం జరిగే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ అని సిపిఎం, ప్రజా సంఘాలైన వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కెవిపిఎస్ హమాలీ కార్మిక సంఘ మరియు సిఐటియు నాయకులు పేర్కొన్నారు. దేశం లోని ప్రజలు 67శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తుంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని దేశంలోని రైతాంగం మొత్తం ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలు చేసినా కూడా మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని వ్యవసాయ రంగానికి పూర్తిగా మొండి చెయ్యి చూపించి వ్యవసాయ సబ్సిడీలను పూర్తిగా ఎత్తి వేసే దిశగా అదేవిధంగా ఆహార భద్రత కు సంబంధించి అతి తక్కువ బడ్జెట్ కేటాయించారని ఎరువుల సబ్సిడీని కూడా



బడ్జెట్లో తగ్గించారని సంవత్సరానికి 12 లక్షల రూపాయలకి ఇన్కమ్ టాక్స్ ఎత్తివేయడం వల్ల సామాన్య పేద వర్గాలకు ఒరిగేదేమీ లేదని కేవలం ఉన్నత వర్గాలకే ఈ బడ్జెట్ కేటాయించిందని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా రాష్ట్ర కార్మిక, రైతుల కు తీరని అన్యాయం చేశారని అదేవిధంగా విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలకు దళితుల అభ్యున్నతి కొరకు ఈ బడ్జెట్ లో అతి తక్కువ కేటాయించడం ఆ వర్గాలకు అన్యాయం చేసినట్టేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోరెంకల సురేష్, కుల వివక్ష పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, దళిత నాయకులు బూడిద తిరుపతి, సిఐటియు నాయకులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ పాఠశాలలో అక్షరాభ్యాసం

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్స్యం దాస్ నగర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రముఖ పాశాల అయిన యూనివర్సల్ ఐ.ఐ.టి. ఫౌండేషన్ హై స్కూల్ లో సోమవారం "వసంత పంచమి" పవిత్ర దినం ను పురస్క రించుకొని చినరుల ''అక్షరాభ్యాసం'' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉదయం ప్రాత:కాల (ప్రార్థనలో భాగంగా గణపతి, సరస్వతీ, సరువుల శ్లోకాలు విదారులు పఠించడంతో కార్యక్రమం మొదలైంది. వేదిక పైన జ్ఞాన సరస్వతి దేవి పీఠం ముందు తల్లి దండ్రులు వారి (పూర్వశిశు ) చిన్నారులు, పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ , ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫల్ చేతుల మీదుగా వేద పండిత్తులైన బ్రాహ్మణోత్తములచే వ శాస్త్రియంగా వేద మంత్రాలలో చిన్నారుల అక్షరాభాసం కన్నుల పండుగగా జీవం



ఉట్టపడే చదువుల తల్లి శోభవిరిసినట్టుగా జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది తల్లిదండ్రులు వారి చిన్నారులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ ఉపన్యాసంలో ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాన్ని ప్రశంసిస్తూ మాట్లాడడం జరిగింది.

# ఇంటి నెంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



**ఇంటి నంబర్లపై, డాక్యుమెంట్లపై సమగ్ర విచారణ చేపట్టండి**
**జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు 9వ డివిజన్ బిజెపికాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ వినతి**

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ లోని అల్కాపురి కాలనీలో హౌస్ నంబర్లతో నకిలీ దస్తావేజులు సృష్టిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, . లోగడ ఇక్కడి ప్రాంతంలో నకిలీ దస్తావేజుల మూలంగా నష్టపోయిన ప్రజలు, కొనుగోలుదారులు ఎంతోమంది నేడు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని , ప్రజలు నష్టపోకుండా అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని సోమవారం రోజున 9వ డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ మాసం గణేష్ జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా అల్కాపూర్ లో తప్పుడు ఇంటి నెంబర్ను ఆధారంగా చేసుకుని స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధి అధికారాన్ని అడ్డం పెట్టుకుని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూములు అమ్మకాలు చేపడుతున్న విషయాన్ని లోబడనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అయినా కూడా ప్రస్తుతం ఇక్కడి అల్కాపురి ప్రాంతంలో ఇంటి నెంబర్ 8 - 6- 359 /ఎ /2/ ఎ/ఎ/1 రేకుల కప్పు గలదానిపై రిజిస్టర్డ్ దస్తావేజును సృష్టించి విక్రయాలు చేపట్టారని, . అసలు ఇంటి నంబర్ పై అనుమానం ,సందేహాలు ఉన్నాయని, ఆ ఇంటి పక్కనే ఉన్న ఇంటి నెంబర్ 8 -3-359 /ఎ /2 /ఎ గల సిరిస్ తో ఉందని, . ఇంటి పక్కనే ఒక సిరీస్ లేకుండా నంబర్లు ఎలా కేటాయించారో తెలియని పరిస్థితి ఉన్నందున ఈ ఇంటి నంబర్ పై , రిజిస్టర్ దస్తావేజు పై విచారణ జరపాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఏదో ఇంటి నెంబర్ను సృష్టించి అల్కాపురిలో ఇలాంటి విక్రయాలు జరుపుతు తప్పుడు దస్తావేజులు సృష్టిస్తున్నారని, అందుకే ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలు కొనుగోలుదారు నష్టపోకుండా తగిన నివారణ చర్యలు చేపట్టగలరని మాసం గణేష్ విజ్ఞప్తి చేశారు.

# ట్రంప్ బెదరింపులతో కరెన్సీల్లో ఒడిదుడకులు



## భారత్ రూపాయి మరింతగా పతనం
## డాలర్‌తో పోలిస్తే 87.29కి చేరిక

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: రూపాయి విలువ మరింత దిగజారింది. రూపాయి డాలర్‌తో పోలిస్తే 87.29కి పతనమైంది. ఈ క్రమంలో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలుదేశాలపై సుంకాల విధింపు నిర్ణయాల కారణంగా కీలక పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం ఆందోళనలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో ట్రంప్ అధిక సుంకాల విధింపులు, అమెరికా డాలర్‌కు ఉన్న అధిక డిమాండ్ వల్ల ఇది జరిగిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ సుంకాల బెదిరింపులు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల కరెన్సీలను ప్రభావితం చేశాయి. దీంతో డాలర్‌కు పెరిగిన డిమాండ్ కారణంగా రూపాయి మరింత పతనమైంది. ముఖ్యంగా చమురు దిగుమతులు, డాలర్ క్రయవిక్రయాల నేపథ్యంలో అమెరికా డాలర్ సూచిక వృద్ధి చెందడం వల్ల భారత రూపాయి మరింత బలహీనంగా మారింది. రూపాయి విలువ 87.29 వద్ద ప్రారంభమైంది. ఇది శుక్రవారం ముగింపుతో పోలిస్తే 67 పైసలు తగ్గింది. ఇక డాలర్ విషయానికి వస్తే ఇండెక్స్ 109.77 వద్ద ట్రేడవుతోంది, ఇది గతంతో పోలిస్తే 1.30 శాతం పెరిగింది. ఈ పరిణామాలు యూరో, యెన్, ఇతర ఆసియా కరెన్సీలపై కూడా ప్రభావం చూపించాయి. యూరో 1.0224, జపాన్ యెన్ 155.54కి పడిపోయాయి. ఈ సమయంలో బ్రెంట్ క్రూడ్ చమురు ధరలు 0.71 శాతం పెరిగి 76.21కి చేరుకున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు మార్కెట్‌లో మరిన్ని మార్పులను సూచిస్తుంది. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించి, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల్లో ఉద్రిక్తతను సృష్టించారని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో తమపై విధించిన సుంకాలకు ప్రతీకారంగా సమాధానమిచ్చే ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితిని పెంచి, భారత రూపాయిపై ఒత్తిడి తెచ్చాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ నిర్ణయాల విషయంలో వెనక్కి తగ్గుతారా లేదా ఇలాగే కొనసాగిస్తారా లేదా అనేది చూడాలి. ఇలాగే కొనసాగితే ప్రపంచ మార్కెట్లకు ఇబ్బంది తప్పదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అనాపైసా ఇవ్వకుండా రాష్ట్రాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహా నిరసన**



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ టీపీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం అనా పైసా ఇవ్వకుండా రాష్ట్రాన్ని విస్మరించినందున నేడు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిరసన చేపట్టడం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికలు ఎక్కడ ఉంటే ఆ రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయిస్తుందని, ఇప్పుడు బీహార్ ఢిల్లీలో ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రాలకే పెద్ద పీట వేస్తోంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపెడుతుందని నిన్నటి రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై నిరసన వ్యక్తం చేశామని, రాష్ట్రంలోని 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న కేంద్రప్రభుత్వం చేసిన దానికి సిగ్గుపడాలని, 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రుల చేతకానితనం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కేవలం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు తీసుకెళ్తుందని మండిపడ్డారు. బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులు ఒక్కసారన్న కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి మా తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వండి అని అడిగిన పాపనపోలేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బేషాజాలకు పోకుండా ఒక సభలో నరేంద్ర మోడీని తెలంగాణ రాష్ట్రనికి పెద్దన్న పాత్ర పోషించాలని కోరారు. బయ్యారం ఉక్కు కర్మగారాన్ని పట్టించుకోకుండా పక్క రాష్ట్రంలో విశాఖ స్టీల్ గురించి మాట్లాడుతున్నారని, పాలమూరు రంగారెడ్డికి నిధులు ఇవ్వమంటే వాళ్లు పోలవరం గురించి మాట్లాడుతారు, ప్రజా ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. మహానగరాలు అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్ విశ్వనగరంగా ముందుకు పోతుంది అన్నారు. కనీసం ఒక్క రూపాయి కూడా హైదరాబాద్ అభివృద్ధి కేటాయించటం లేదని అన్నారు. మహిళా మంత్రిగా నిర్మల సీతారామన్ మహిళ లోకాన్ని విస్మరించింది. పేదలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదని మన రాష్ట్రం నుండి లక్షల కోట్లు పన్నుల రూపంలో తరలించుకుపోతున్న రాష్ట్రానికి నిధులు కేటాయించడం లేదు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో అన్ని వర్గాల వారికి సమ ప్రాధాన్యత కల్పిస్తాం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా ప్రజా ప్రభుత్వం ఆడంబరాలకు పోవడం లేదని వాస్తవానికి దగ్గరగా ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్ ప్రవేశపెట్ట బోతున్నామని తెలిపారు. బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో పతనం తప్పదని బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ వెలుముల స్వరూప రెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, సూర దేవరాజు, ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్టాండ్ ల వద్ద షీ టీం నిఘా



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: బస్టాండ్ ల వద్ద షీ టీం ఉంటుందని ఇన్చార్జిలు అన్నారు. సోమవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జ్ ఎస్. లావణ్య ఆధ్వర్యంలో గర్రెపల్లి గ్రామంలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. అమ్మాయి లకు ఎలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్ర మం లో ప్రిన్సిపాల్ గిరిజ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 03: హైదరాబాదులో విశ్వం ఎడ్యూటేక్,గామా అధ్వర్యంలో నిర్వహించిన అబాకస్,వేదిక్ గణిత రాష్ట్రస్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతులు సాధించారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీలకు హాజరవ్వగా కే.మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి జూనియర్ విజువలైజేషన్ విభాగంలో మొదటి బహుమతి, ఏం రితన్య ఐదో తరగతి విద్యార్థిని సీనియర్ కేటగిరి విభాగంలో రెండవ బహుమతి, ఏం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి స్టార్ పర్ఫార్మర్ అవార్డు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి తో పాటు ప్రశంస పత్రం అందజేశారు. అబాకస్ వేదిక్ గణిత రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబాకస్ పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత, ఆలోచన విధానం,గణితం పై మక్కువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె : నిధి అగర్వాల్



అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. దాదాపు రెండేళ్ల పాటు ఆఫీసుల చుట్టూ తిరిగాను. ఆఫీసుల చుట్టూ తిప్పించుకొని ఆతర్వాత అవకాశం లేదు అంటూ పంపించేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.




# గ్రామీ అవార్డుల్లో సత్తాచాటిన భారత సంతతి మహిళ

సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అందించే 67వ 'గ్రామీ అవార్డుల' ప్రదానోత్సవం అమెరికాలోని లాస్ఏంజిల్స్‌లో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ సంగీత దర్శకులతో పాటు సింగర్స్ హాజరై సందడి చేశారు. ఇక ఈ అవార్డు వేడుకలలో భారత సంతతికి చెందిన ఇండో-అమెరికన్ సింగర్, వ్యాపారవేత్త చంద్రికా టాండన్ అవార్డు అందుకుంది. చంద్రిక రూపొందించిన 'త్రివేణి' అనే ఆల్బమ్ బెస్ట్ న్యూ ఏజ్ యాంబియంట్ ఆర్ చాంట్ ఆల్బమ్‌గా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ లాటిన్ పాప్ ఆల్బమ్‌కి గాను పాప్ సింగర్ షకీరా అవార్డును అందుకోగా.. ఉత్తమ డ్యాన్స్ పాప్ రికార్డింగ్ విభాగంలో చార్లీ %శజఙ% అవార్డును దక్కించుకుంది. గ్రామీ అవార్డుల అందుకున్న వారి లిస్ట్ చూసుకుంటే..




# ఇప్పుడు పోస్టర్‌తో బయట, త్వరలో పోస్టర్‌లో లోపట..

## ఆసక్తికరంగా మోనాలిసా పోస్టు



మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది. 'ఈ రోజు పోస్టర్ బయట. రేపు పోస్టర్ లోపల. కాలచక్రం అంటే ఇదే. త్వరలోనే ముంబైలో కలుద్దాం. అల్లు అర్జున్ పుష్ప-2' అంటూ' ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.




# గోవా ఆత్మహత్య చేసుకున్న కబాలి నిర్మాత కేపీ చౌదరి

ప్రముఖ నిర్మాత కేపీ చౌదరి (కృష్ణప్రసాద్) ఆత్మహత్య చేసుకున్నారు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కేపీ చౌదరి గోవాలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సోమవారం ఉదయం పోలీసులు వెళ్లి చూసేసరికి ఆయన నిర్జీవంగా కనిపించారు. దీంతో పోలీసులు ఆత్మహత్య కేసు నమోదు చేసుకున్నారు. కేపీ చౌదరి పూర్తి పేరు కృష్ణప్రసాద్ చౌదరి. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించాడు. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కబాలి సినిమా తెలుగు వర్షన్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించారు. పలు తెలుగు, తమిళ సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సర్దార్ గబ్బర్ సింగ్, అర్జున్ సురవరం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి పలు సినిమాలకు డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేశారు. అయితే నిర్మాతగా మారిన తర్వాత కేపీ చౌదరికి కలిసి రాకపోవడంతో గోవాలో ఓమ్ పబ్‌ను స్టార్ట్ చేశాడు. అక్కడ కూడా లాస్ రావడంతో తనకు ఉన్న పరిచయాలతో సెలబ్రెటీలకు డ్రగ్స్ విక్రయాలు చేయడం మొదలుపెట్టారని అప్పట్లో వార్తలు వచ్చాయి.హైదరాబాద్‌లోని వరలక్ష్మీ టిఫిన్స్ డ్రగ్స్ కేసులోనూ కేపీ చౌదరి నిందితుడిగా ఉన్నారు.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.